# COMMUNIST PARTY OF INDIA (MARXIST)
# ANDHRA PRADESH COMMITTEE

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com


ప్రచురణార్థం/ ప్రసారార్థం:

విజయవాడ,
**తేది : 28 నవంబరు, 2020.**

## నివర్ తుఫాన్ వల్ల నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలి

నివర్ తుపాను వల్ల నష్టపోయిన రైతాంగాన్ని, కౌలురైతుల్ని తక్షణం ఆదుకోవాలని భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) రాష్ట్ర కమిటీ డిమాండ్ చేస్తున్నది. పంట పరిహారంతోపాటు తడిసిన ధాన్యాన్ని నిబంధనలు సడలించి గిట్టుబాటు ధరకు కొనుగోలు చేయాలి. ప్రభుత్వ సహాయం కౌలురైతులకు అందేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నది.

రాష్ట్రంలో సుమారు ఐదు లక్షల ఎకరాలకు పైగా పంటలకు నష్టం జరిగిందని ప్రాథమిక అంచనా. ఇప్పటికి ఆరుగురు మరణించగా 500 పైగా పశువులు మృత్యువాత పడ్డాయి. పూర్తిస్థాయి అంచనాలు వస్తే పంట నష్టం రెట్టింపు కావచ్చు. చేతికి అందవలసిన వరి నీట మునిగింది. రెండు, మూడవ కోతలో ఉన్న పత్తి పంటకు తీవ్ర నష్టం జరిగింది. ఇతర వ్యాపార పంటలు కూడా దెబ్బతిన్నాయి. ఆయా పంటలను బట్టి ఎకరాలకు రూ. 25 వేలకు తగ్గకుండా పరిహారాన్ని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చెల్లించాలని సిపిఐ(ఎం) ఆంధ్రప్రదేశ్ కమిటీ కోరుతున్నది. ప్రత్యక్ష ఎన్యూమరేషన్ ప్రాతిపదికగానే పరిహార చెల్లింపులు చేయాలి తప్ప ఈ-క్రాప్ వంటి కంప్యూటర్ ఆధారిత నిబంధనలు విధించరాదు. వాస్తవ సాగుదారులైన కౌలుదారులకు పరిహారం తప్పనిసరిగా చెల్లించాలని డిమాండ్ చేస్తోంది.

నివర్ తుపాను ప్రభావం పూర్తిగా తగ్గక ముందే మరో మూడు తుపానులు ఈ వారంలో రానున్నాయన్న వాతావరణ శాఖ హెచ్చరికలు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయి. ఇప్పటికే కోవిడ్ విపత్తు ఆవరించిన నేపథ్యంలో తుపాను పర్యవసానంగా కొత్త అంటువ్యాధులు ప్రబలితే ప్రజలు తీవ్ర కష్టాల పాలవుతారు. రాష్ట్ర ప్రభుత్వం వైద్య, ఆరోగ్యశాఖను అప్రమత్తం చేయాలని, తగినంతమంది వైద్యులు, పారా మెడికల్ సిబ్బంది, మందులు ఏర్పాటు చేయాలని సిపిఎం కోరుతోంది. విపత్తు సహాయ నిధులను కేంద్ర ప్రభుత్వం వెంటనే విడుల చేయాలని డిమాండ్ చేస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం ఆ మేరకు ఒత్తిడి తీసుకురావాలని కోరుతుంది.

**(వి.శ్రీనివాసరావు)** 

**(పెనుమల్లి మధు)**
రాష్ట్ర కార్యదర్శి